



# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 282 | బుధవారం 08 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




# తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై ద ృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని,

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం

2లో

# కల్తీ కిక్కులో కొత్త కోణం



- నకిలీ డిస్టిలరీ ఏర్పాటుకు వైసీపీ టైంలోనే జనార్దన్ యత్నాలు
- వైసీపీ హయాంలోనే సన్నాహాలు.. సొంత బార్‌లో ఐదు కోట్లు నష్టం
- పూడ్చుకోవడానికి అడ్డదారులు.. దక్షిణాఫ్రికాకు పరార్!
- సోదరుడు సహా ముగ్గురి అరెస్టు.. కాకినాడ ల్యాబ్‌కు 'నకిలీ' నమూనాలు!

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్దన్ సొంత బార్ నడుపుతూ అప్పులఊబిలో కూరుకుపోయాడా? అందులో నుంచి బయటపడడానికి 'సొంతంగా' మద్యం తయారు చేసేందుకు సిద్ధమయ్యాడా? ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీ ప్లాంట్ కోసం వైసీపీ హయాంలోనే సన్నాహాలు మొదలుపెట్టాడా?... అంటే అవుననే ఎక్సైజ్ వర్గాలు సమాధానం ఇస్తున్నాయి. ఇబ్రహీంపట్నంలోని బార్ నుంచి సరుకు సీజ్ వరకు జరిగిన ప్రక్రియపై ఎక్సైజ్ డీసీ ఎస్.శ్రీనివాసరావు, ఈఎస్ కె.శ్రీనివాసరావు ఒక నివేదికను తయారు చేశారు. దానిని మంగళవారం ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి పంపారు. ఎక్సైజ్ వర్గాలు అందించిన సమాచారం ప్రకారం.. కరోనా సమయంలో జనార్దన్ బాగా అప్పులపాలయ్యారు.

2లో

## 16న శ్రీశైలానికి ప్రధాని మోదీ



- భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష
- హెలీప్యాడ్, శివాజీ స్ఫూర్తి కేంద్రం పరిశీలన
- ప్రధాని రాకతో శ్రీశైలానికి మరింత వైభవం: పీవీఎన్ మాధవ్

2లో



- గతంలో ఉన్న నోటిఫికేషన్లు ఉపసంహరణ
- కొత్తగా భూ సేకరణ నోటిఫికేషన్లు జారీకి ప్రతిపాదనలు సిద్ధం చేసిన సీఆర్‌డీఏ
- మినహాయింపుల విషయం తేల్చకపోతే చట్ట ప్రకారం ముందుకెళ్తాం: రైతులు

# అమరావతిలో భూసేకరణ అమలులోకి

అమరావతి రాజధానిలో సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో భూసేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ చట్టం –2013 ప్రకారం రాజధాని ప్రాంతంలో అమల్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన భూములు సేకరించేందుకు గుంటూరు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో సూచించారు. ఇదిలాఉండగా, గత భూసేకరణ నోటిఫికేషన్ల రద్దుతో సీఆర్‌డీఏ అధికారులు సరికొత్తగా నోటిఫికేషన్లు జారీ చేయటానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటిని బుధ, గురువారాల్లో జిల్లా యంత్రాంగానికి అందజేయనున్నారు. రాజధానిలో 2,800 ఎకరాల సేకరణకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకున్న నేపథ్యంలో,

## పోటీకి టీడీపీ దూరం



- ఎవరికీ మద్దతివ్వకూడదని నిర్ణయం
- సమర్థులకే టీటీడీపీ బాధ్యతలు
- తెలంగాణ రాజకీయాల్లో.. బలమైన శక్తిగా ఎదుగుదాం
- టీటీడీపీ నేతలతో చంద్రబాబు

2లో

## నారావారిపల్లెలో మంత్రి లోకేశ్... బాబాయికి ఘన నివాళి



- నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్థంతి కార్యక్రమం
- నారావారిపల్లెలో సంవత్సరీకం... పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- స్మృతివనం వద్ద బాబాయికి నివాళులు అర్పించిన వైనం
- హాజరైన నారా, నందమూరి కుటుంబ సభ్యులు
- పాల్గొన్న టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

## విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు...

- ఈ నెల 9న జరగాల్సిన జగన్ విశాఖ పర్యటనకు పోలీసుల అనుమతి నిరాకరణ
- అదే రోజు నగరంలో మహిళల వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్
- మ్యాచ్ బందోబస్తు కారణంగా సిబ్బంది కొరత అని వెల్లడి
- జగన్ పర్యటనతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన
- ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతి నిరాకరణ ఈ విషయాన్ని వైసీపీకి లేఖ ద్వారా తెలియజేసిన పోలీసులు



2లో

## తీన్మార్ మల్లన్నకు హైకోర్టులో ఊరట..



# సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై మరింత అవగాహన పెంచాలి..!

**డేటా ఎంట్రీ పూర్తి స్థాయి లో చేయండి...**
**ఈ నెల 10- 11 వ తేదీ లలో కడప నగరం కళాక్షేత్ర ప్రాంగణం లో సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాల ప్రదర్శన మరియు సేల్స్ కార్యక్రమ నిర్వహణ**
**విసి కానారేన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



**వై ఎస్ ఆర్ కడప,చీఫ్ బ్యూరో అక్టోబర్ 07 :నంది పత్రిక** ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీపై ప్రజలకు పూర్తి స్థాయి లో అవగాహన కల్పించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందు కెళ్లాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. జిల్లాలో "సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్" పై చేస్తున్న అవగాహన కార్యక్రమాల అమలు తీరు పై మున్సిపల్ కమిషనర్లు,ఎం పి డి ఓ లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం రాత్రి వీసీ కానారేన్స్ ద్వారా సమీక్ష చేశారు.ఈ కార్యక్రమంలో జేసీ అదితి సింగ్,జిఎస్టీ జాయింట్ కమిషనర్,జిల్లా సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ నోడల్ అధికారి జి. సుమతి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మారిన ధరల విషయంపై ప్రజలకు తెలియజేయాలన్నారు. 4 వారాల షెడ్యూల్ ను సవివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు.ప్రతి రోజు చేసిన కార్యక్రమాలపై డేటా ఎంట్రీ ఖచ్చితంగా చేయాలని,ఈ కార్యక్రమం పై శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు.ఇంటింటికి వెళ్ళి జిఎస్టీ తగ్గింపు, తగ్గింపు వలన సేవింగ్స్ గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయాలని ఆదేశించారు..షెడ్యూలు ప్రకారం అన్ని శాఖలు జీఎస్టీ తగ్గింపు పై ప్రణాళికా ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జీఎస్టీ ఛాంపియన్లు ఎప్పటికప్పుడు షెడ్యూల్స్, డాక్యుమెంటేషన్ (ఎస్.జి .ఎస్.ఎస్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్)యాప్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాలు కంపెనీల అసోసియేషన్ ల వారితో మైదుకూరు,కడప, ప్రొద్దుటూరు,బద్వేలు,పులి వెందుల,జమ్మల మడుగు ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవ గాహన నిమిత్తం ప్రదర్శన ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు..ఎం పి డి ఓ లు,మునిసిపల్ కమిషనర్ లు సూపర్ జి ఎస్టి– సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నకు ఒక నోడల్ అధికారి ని నియమించాలన్నారు.ఈ నెల 10 మరియు 11 వ తేదీ లలో కడప కళా క్షేత్ర ప్రాంగణం లో సూపర్ జి ఎస్టి – సూపర్ సేవింగ్స్ కార్యక్రమం లో భాగంగా ఎలక్ట్రానిక్ మరియు గృహోపకరణాల ప్రదర్శన మరియు సేల్స్ కార్యక్రమ నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధింత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు..ఈ నెల 9 న అన్ని పి హెచ్ సి లలో కార్యక్రమ నిర్వహణ ను డాక్యుమెంటేషన్ చేయాలని తెలిపారుజిఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, జిల్లా వైద్య శాఖ అధికారి నాగరాజు,డ్వామా, డిఆర్డిఏ పిడి లు ఆదిశేషారెడ్డి, డా.రాజ్యలక్ష్మి,డిఈఓ శంషుద్దీన్,జిల్లా పర్యాటక శాఖ అధికారి సురేష్,తదితర అధికారులు పాల్గొన్నారు

## కొండయ్య వాగు కట్టతో రైతులకు ఇబ్బందులు
## కలెక్టర్ ఆదేశాలపై అధికారులు పరిశీలన


**పోరుమామిళ్ల, అక్టోబర్ 7 (నంది పత్రిక):** కడప జిల్లా, పోరుమామిళ్ల మండలంలోని అక్కలరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న కొండయ్య వాగు వరువపై కట్ట వేసిన కారణంగా అక్కలరెడ్డిపల్లె, వెంకటాపురం, కృపానగర్, జిల్లెల్ల గ్రామాలకు నీరు సరఫరా కాకుండా ఉంది. ఫలితంగా దాదాపు 2,000 ఎకరాల పంట భూములకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం గ్రామాల ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి, 06-10-2025న జిల్లా కలెక్టర్ గారికి అర్జీ సమర్పించారు. దీనిపై జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి, సమస్యను 7 రోజుల్లో పరిష్కరించాలంటూ జిల్లా ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ గారికి ఆదేశాలు జారీ చేశారు.దీని అనంతరం ఇరిగేషన్ విభాగం అధికారులు డి.ఈ., ఏ.ఈ., ఫారెస్ట్ గార్డ్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు ఈ రోజు (07-10-2025) అక్కలరెడ్డిపల్లెకు విచ్చేసి, కొండయ్య వాగు ప్రాంతాన్ని పరిశీలించి, త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలు ఈ సందరరేగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వెంటనే పనులు ప్రారంభించి సమస్యను తొందరగా పరిష్కరించాలని మనవి చేశారు.

## కేసముద్రం మండల కేంద్రంలో
## రెండవ ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి.





**కేసముద్రం, అక్టోబర్ 07(నంది పత్రిక):** మంగళవారం కేసముద్రం మండల మున్సిపాలిటీ పరిధిలోని ఉపతపాల కార్యాలయంలో ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ గతంలో కేసముద్రం మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం, మూడు ఆధార్ అప్డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. కానీ గత కొన్ని నెలలుగా బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రం మూసివేయడమైనది. అప్పటినుండి మండలంలో రెండు రోజులుగా ఆధార్ అప్డేట్ కేంద్రాలు నిర్వహించబడుతున్నాయి ఇప్పుడు మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ నందు ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని కూడా మూసివేయడంతో స్టేషన్ లోని ఉపతాపాల కార్యాలయం నందు ఒక్కటే ఉండడం వలన మండల కేంద్రంలోని వివిధ గ్రామాల ప్రజలు ఉదయం 7 గంటలకే బారులు తీరుతున్నారు. ఆధార్ అప్డేట్ కోసం నిలువ నీడ లేకుండా ఎర్రటి ఎండలోనే ప్రజలు మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలబడుతు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప తపాల కార్యాలయంలో ఉన్న ఆధార్ అప్డేట్ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకే నిర్వహించబడుతుంది. ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన వారందరికీ ఒంటి గంట వరకు కొంతమందికి మాత్రమే ఆధార్ అప్డేట్ అవుతుంది ఒంటి గంట తర్వాత ఆధార్ అప్డేట్ సెంటర్ బంద్ చేయడం వలన చాలామంది ఆధార్ అప్డేట్ కాకుండా తిరిగి వెళ్ళిపోతున్నారు. కాబట్టి మండల ప్రజల సౌకర్యార్థం, మరొక ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కమిటీ, సభ్యులు సోమారపు ఎల్లయ్య, వివిధ గ్రామాల ప్రజలు వీరన్న, ప్రేమ్ కుమార్ లకావత్ వీరన్న, నునావత్ వెంకన్న, ప్రభాకర్, బానోత్ శంకర్, మహేశ్వరి, నందిని, పావని, నవ్య, అశ్విని, వాలియా, రమ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో
## స్టడీ మెటీరియల్ అందచేత



**కేసముద్రం, అక్టోబర్ 07(నంది పత్రిక):**కేసముద్రం మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8 వ తరగతి విద్యార్థులకు నేషనల్ మైన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కోసం స్టడీ మెటీరియల్ ను చేయూత ఫౌండేషన్ ద్వారా అందజేశారు. గతంలో ఫౌండేషన్ తరుపున ప్రభుత్వ పాఠ శాలల బలోపేతానికి అనేక కార్యక్రమలు చేయటం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బండోజు వేణు చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంపత్ రెడ్డి, రవీందర్, వినోద్ రాజ్, ఉపాధ్యాయులు ఫౌండేషన్ అధ్యక్షులు వేణు చారి, సభ్యులు రమణ పాల్గొన్నారు.

## నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన ఫిరోజ్"



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 07. (నంది పత్రిక ):**నంద్యాల పట్టణం 14వ వార్డు లో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫిరోజ్ లబ్ధిదారులకు తన చేతులా మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ కూఅర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పౌర సరఫరా వ్యవస్థలో పూర్తిస్థాయి పాదరర్శకత ను తీసుకువస్తాయన్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిత్యావసర సరుకులు సరళంగా, నేరుగా, ఎవరికీ ఇబ్బందులు లేకుండా లభిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను సమర్థవంతంగా, సమయానికి చేపడుతోందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఆహార భద్రతను బలోపేతం చేస్తాయని భవిష్యత్తులో ప్రతి లబ్ధిదారుడు సులభంగా తన కార్డు ద్వారా సరుకులు పొందేలా కూటమి ప్రభుత్వం సాంకేతికతను మరింత విస్తరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులు మరియు పాల్గొన్నారు.

## టెట్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలి.

**పార్లమెంట్ లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23 ను సవరించాలి**
**టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండు.**



**కేసముద్రం, అక్టోబర్ 07(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కేసముద్రం మండల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్యాంపెయిన్ లో బాగంగా మండలం లోని కేసముద్రం, ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాట్రపల్లి, ఇంటికన్నె, వెంకటగిరి, పాఠశాలల్లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణకు ఐదేళ్ళకు మించి సర్వీసు ఉన్న ఉపాధ్యాయులందరూ రెండేళ్ళలో తప్పనిసరిగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీరు?లు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన ఇచ్చిన తీర్పుకి ముందు దేశవ్యాప్తంగా నియామకమైన 25 లక్షల మంది, రాష్ట్రంలో 30 వేల మంది టీచర్లపై ప్రభావం చూపుతుందని, 20 నుండి 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడేందుకు తీర్పును పునః సమీక్షించాలని కోరుతూ వెంటనే రివ్యూ పిటీషన్ వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు, 2010 ఆగస్ట్ 23న తర్వాత నియామకమైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ ను తప్పనిసరి చేస్తూ విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 23 లో స్పష్టత ఇచ్చే విధంగా చట్టాన్ని సవరించాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా ఎన్సీటిఈ, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా హక్కు చట్టం అమలుకు కృషి చేస్తున్నాయని, పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ అవసరమని చెప్పలేదని, పైగా 2010 ఆగస్ట్ 23కి ముందు నియామకమైన సీనియర్ టీచర్లు ఇప్పటివరకు టెట్ పాస్ కావాలనే ఆలోచన చేయలేదన్నారు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటిఈ) టెట్ సిలబస్ ను మార్పు చేయాలని, ఉత్తీర?త అర్హత మార్కులను సవరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని తక్షణమే అమలు చేయాలని, జీఓ 317 బాధితులకు తాత్కాలిక డిప్యూటేషన్ కాకుండా శాశ్వత ప్రాతిపదికన స్థానిక జిల్లాలకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.హుస్సేన్, మండల అధ్యక్షులు భూక్య శ్రీను, కోశాధికారి టి.కల్యాణ్ , జె.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 7 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం సాయంత్రం వాల్మీకి జయంతి పర్వదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘ నాయకులు వాల్మీకి చిత్రపటాన్ని ట్రాక్టర్ పై ఉంచి స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ , గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందరరేగా దుర్గామాత వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## రెండు రోజులు శిక్షణా తరగతులు ఎంపీడీవో నూర్జహాన్ బేగం

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 7 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీడీవో నూర్జహాన్ బేగంఆధ్వర్యంలోబేగం మంగళవారం నాడు సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ , రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. సందరరేగా సొంత వనరుల ద్వారా గ్రామని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలలో వివరించారు

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు
## పట్టణంలో ర్యాలీ నిర్వహించిన వాల్మీకులు



**బనగానపల్లె అక్టోబర్ 7** కోవెలకుంట్ల, బనగానపల్లె పట్టణాల్లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాల వేసి నగరమంతా ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమం లో పురుషులు మహిళా వాల్మీకులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర?యం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

## కల్తీ కిక్కులో కొత్త కోణం

ఇబ్రహీంపట్నం బార్ నష్టాల్లో కూరుకుపోయింది. రూ. ఐదు కోట్లు నష్టపోయారు. దీంతో నకిలీ డిస్టిలరీ ఏర్పాటుచేసి డబ్బులు సంపాదించాలని ఆలోచించారు. బార్ ఉన్న ప్రాంతానికి సమీపంలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకుని నెమ్మది నెమ్మదిగా పరికరాలను అమర్చడం మొదలుపెట్టారు. గతంలో జనార్దన్ దక్షిణాఫ్రికాలో నకిలీ మద్యం వ్యాపారం చేశారు. ఆ అనుభవంతోనే మినీ డిస్టలరీ ఏర్పాటుకు పూనుకున్నారు. జనార్దన్ తెలుగుదేశం నాయకుడిగా స్థానికంగా చలామణి అయినప్పటికీ వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలతో మంచి సంబంధాలు నడిపారు. ప్రస్తుతం పరారీలో ఉన్నారు. జనార్దన్ సోదరుడు జగన్మోహనరావుతోపాటు బార్‌లో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన బాదల్ దాస్, ప్రదీప్ దాస్ అనే ఇద్దరిని భవానీపురం ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారిని ఆరో మెట్రోపాలిటన్ కోర్టులో మంగళవారం హాజరుపరచగా, కోర్టు 17వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అనంతరం వారిని నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.నకిలీ మద్యాన్ని ములకలచెరువు నుంచి ఇబ్రహీంపట్నం తీసుకురావడం, ఇక్కడ విక్రయించడం వంటి పనులు ప్రదీప్ దాస్, బాదల్ దాస్ చేసేవారు. ములకలచెరువు నకిలీ సరుకును.. బార్ మూసివేశాక మద్యం కోసం వచ్చేవారికి విక్రయించేవారని అధికారులు గుర్తించారు. ఇదే విషయాన్ని జగన్మోహనరావు వాంగ్మూలంలో పేర్కొన్నట్టు తెలిసింది. జనార్దన్ దక్షిణాఫ్రికాలో ఉన్నట్టు కొందరు.. హైదరాబాద్‌లోఉన్నారని మరికొంతమంది చెబుతున్నారు. కాగా ఇబ్రహీంపట్నంలో గోదాము నుంచి స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం నమూనాలను కాకినాడ రీజనల్ ఎక్సైజ్ ల్యాబ్(ఆర్ఈఎల్)కు పంపాలని అధికారులు నిర?యించారు.

## అమరావతిలో భూసేకరణ అమలులోకి

తొలిదశలో ఎంత మేర భూముల సేకరణకు నోటిఫికేషన్ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ధరల ప్రాతిపదికనే పరిహారం ఇచ్చేలా నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. మరోవైపు, తమ సమస్యలు పరిష్కరించాకే ఈ విషయంలో ముందుకు వెళ్లాలని, లేకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రైతులు అంటున్నారు. వైసీపీ హయాంలో 1,900 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ల రద్దుపై కొంతమంది కోర్టుకు వెళ్లారని.. ఆ అంశం ఇంకా కోర్టులో ఉండగా కొత్తగా భూసేకరణ నోటిఫికేషన్ ఎలా ఇస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**ప్రత్యేక ప్రాజెక్టుల కోసం ఎస్పీవీ** అమరావతి రాజధానిలో ప్రత్యేక ప్రాజెక్టుల అభివృద్ధి, అమలు, ఆపరేషన్, నిర్వహణకు సంబంధించి స్పెషల్ పర్పస్ వెహికల్(ఎస్పీవీ)ని ఏర్పాటు చేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్మార్ట్ ఇండస్ట్రీస్, ఐకానిక్ వంతెన, స్పోర్ట్స్ సిటీ, రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, రోప్‌వే, ఇన్నర్ రింగ్‌రోడ్డుతోపాటు ప్రభుత్వం, సీఆర్‌డీఏ ఆమోదించిన ప్రాజెక్టులను ఎస్పీవీ ద్వారా చేపట్టనున్నారు.

## పోటీకి టీడీపీ దూరం

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో పోటీ చేయరాదని తెలుగుదేశం పార్టీ నిర?యించింది. పోటీకీ పార్టీ శ్రేణులు సమాయత్తంగా లేరన్న ఉద్దేశంతో ఈ నిర?యం తీసుకుంది. ఈ ఉప ఎన్నికల్లో ఏ పార్టీకీ మద్దతు ఇవ్వరాదని కూడా నిర?యం తీసుకున్నారు. మంగళవారం ఉండవల్లిలోని తన నివాసంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు టీటీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించి ఈమేరకు నిర?యం తీసుకున్నారు. జాతీయ స్థాయి కూటమిలో భాగస్వామ్యంగా ఉన్నందున బీజేపీ కోరితే జూబ్లీహిల్స్‌లో మద్దతు విషయం ఆలోచిద్దామని చంద్రబాబు అన్నారు. సమర్థ నాయకత్వాన్ని అందించేవారికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని టీటీడీపీ నాయకులకు స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత కమిటీల నియామకాలు పూర్తిచేసుకుని కార్యక్రమాలు పెంచాలని పిలుపునిచ్చారు. 'తెలంగాణ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదుగుదాం.. ఇందుకోసం సంస్థాగతంగా బలోపేతం కావడం ముఖ్యం.. అన్ని స్థాయిల్లో కమిటీలను పూర్తిచేయండి. ఎప్పటికప్పుడు నేను కూడా దిశానిర్దేశం చేస్తా..' అని చంద్రబాబు అన్నారు. ఇప్పటికే కసరత్తు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలో మండల అధ్యక్షుల నియామకాలు పూర్తిచేయాలని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షునితో పాటు స్టేట్ కమిటీని నియమించాలన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. తెలంగాణలో 1.78 లక్షల సభ్యత్వం చేసినట్లు చంద్రబాబుకు నాయకులు వివరించారు. రాష్ట్ర పార్టీ సంస్థాగత నిర్మాణం పూర్తి చేసి నాయకత్వాన్ని అందిస్తే.. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీలో చురుగ్గా పనిచేయడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం గురించి నేతలు ప్రధానంగా ప్రస్తావించారు. ఆ నియామకం ఆలస్యం అయ్యేలా ఉంటే... ఈలోపు ముఖ్య నాయకులతో రాష్ట్ర స్థాయిలో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

## విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు...

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు. జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందరరేగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర?యించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర?యాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నుంచి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## 16న శ్రీశైలానికి ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16న శ్రీశైలం పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో సీనియర్ ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ప్రధాని పర్యటన స్పెషల్ అధికారి వీరపాండియన్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు, పోలీసు ఉన్నతాధికారులు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సున్నిపెంట హెలీప్యాడ్ పరిసరాలను, శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడినుంచి మల్లికార్జునస్వామి ఆలయం ఎదురుగా గంగాధర మండపం వద్దకు చేరుకుని ప్రధాని పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లపైనా ఆరా తీశారు. మోదీ సున్నిపెంట హెలీప్యాడ్ నుంచి రోడ్డుమార్గాన శ్రీశైలానికి రానున్నారు. దీంతో ఈ రహదారికి మరమ్మతులు వేగవంతంగా చేయాలని అధికారులను ఆదేశించారు.

# సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం చాలా బాధాకరం

### ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రటరీ ఫణి రావు




**పోరుమామిళ్ల, అక్టోబర్ 07 (నంది పత్రిక):** సుప్రీంకోర్టు ప్రధానన్యాయ మూర్తి పై ఒక న్యాయవాది బూటు విసరడం న్యాయస్థానంలో అలా జరగడం సరైన పద్ధతి కాదు. అందులోనూ ఒక దళితుడు సర్వోన్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా రావడం దేశానికి గర్వకారణం .సుప్రీంకోర్టు అంటే దేశానికి ఒక న్యాయమైన మందిరం లాంటిది ఏదైనా చట్టపరంగా చూడాలి కానీ న్యాయస్థానాన్ని అవహేళనగా చేయడం సరైన పద్ధతి కాదు. ఆయన మానసిక స్థితి సరిగా లేదా చట్టాలు తెలిసిన ఆ వ ృద్ధ న్యాయవాది ఇలా చేయడం చట్టాన్ని ఉల్లంఘించినట్టుగా చట్టాన్ని హేళన చేసినట్టుగా న్యాయ దేవతను ఇలా అవమానించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి న్యాయస్థానాలను మనం భారతదేశంలో న్యాయస్థానాలను దేవాలయాలుగా గౌరవప్రదంగా గౌరవిస్తాము. ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా చట్టం తన పని తాను చేసుకోకుండా సరైన పద్ధతిలో న్యాయస్థానాలు ముందు ముందు కొన్ని సవరణలు కూడా చేయాల్సిన పరిస్థితి తీసుకురావాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న సెక్రటరీ ఫణి రావు కోరుతున్నారు.మధ్యప్రదేశ్లో మొగలులు పాలించే సమయంలో విష?మూర్తి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఆ విగ్రహాన్ని పునః ప్రతిష్ట చేయాలని ఈ వ ృద్ధ న్యాయవాది కోరడం జరిగింది. వాదోపవాలు న్యాయస్థానంలో తెలుసుకోవాలి కానీ ఇలా దాడి చేయడం సరైన పద్ధతి కాదు

## సర్వోన్నత న్యాయమూర్తిపై దాడి దిగ్భ్రాంతికరం ప్రతి భారతీయుడు ఖండించాలి

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు




**పోరుమామిళ్ల, అక్టోబర్ 7 (నంది పత్రిక):** సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై ఒక న్యాయవాది దాడి ప్రయత్నం చేయడమంటే ఇది దేశానికి తీవ్ర తలవంపులు కలిగించే సంఘటనని, జ్యుడిషియరీపై దాడి అంటే రాజ్యాంగంపై దాడేనని ఇలాంటి చర్యలు దేశ ప్రతిష్టకు అవమానకరమే గాక దేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని, రాజ్యాంగానికి పొంచి ఉన్న ముప్పని ఇది భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘటన జరగడం దురద ృష్టకరమని ముఖ్యంగా జస్టిస్ గవాయ్ రాజ్యాంగవాది, రేషనల్ థింకర్గా పేరుగాంచినవారు. ఇలాంటి ఘటనలు డెమాక్రసీని బలహీనపరుస్తాయని దుండగుడిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటా..

### నూతన ప్రజారోగ్య అధికారి యస్.బి.విష్ణుమూర్తి




**కర్నూలు నంది పత్రిక......**నగరంలో పారిశుద్ధ్యం మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నూతన ప్రజారోగ్య అధికారి యస్.బి. విష?మూర్తి అన్నారు. మంగళవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని బాధ్యతలు స్వీకరించారు. అంతకన్నా ముందు కమిషనర్ పి.విశ్వనాథ్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పారిశుద్ధ్య తనిఖీదారులతో సమావేశం నిర్వహించారు.

## మానవతా విలువలను పెంపొందించుకోవాలి

### నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు

### కార్యాలయంలో వాల్మీకి మహర్షికి ఘననివాళి



**కర్నూలు నంది పత్రిక.....** రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు పేర్కొన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ%ొా% రామాయణాన్ని రచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని, ఆయన రచన మానవజాతికి ఉన్నతమైన ఆదర్శాలను, నైతిక విలువలను బోధించే మధుర కావ్యం అని వివరించారు. వాల్మీకి సామాజిక వర్గంలో పుట్టడం మా అద ృష్టమని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఆర్వో స్వర?లత, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, స్వర?లత, రామక ృష?, డి.ఎస్.ఓ. క ృష?మోహన్, సిబ్బంది శ్రీనివాసులు, రామాంజి, నూర్ అహ్మద్, షబానా, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి



**కర్నూలు నంది పత్రిక......** మంగళవారంరామాయణ కర్త అయినటువంటి వాల్మీకి జయంతి సందర్భంగా డాక్టర్ కే వేణుగోపాల్ సిఈఓ సైట్కుర్ మరియు జిల్లా యువజన సంక్షేమ అధికారి గౌరీ గోపాల్ హాస్పిటల్ రోడ్ ఎదురుగా ఉన్నటువంటి వాల్మీకి ఆలయంలో వాల్మీకి విగ్రహమునకు పూలదండను వేసి రామాయణ మహాకావ్యమును మనకు అందజేసినటువంటి గొప్ప మనిషికి మనము క ృతజ్ఞతలు ఈ విధంగా తెలుపుకుంటున్నాం అని చెప్పి తెలియజేశారు.

## ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసిన తాలూకా నూతన సీఐ



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును కర్నూలు అర్బన్ తాలూకా సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తేజమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు... నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయన ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు..ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని కేసులు, సమస్యల పై చర్చించారు..అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ నాగరాజు సీఐ తేజమూర్తిని ఆదేశించారు..

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలి

### వైద్యాధికారి సౌమ్య



**బద్వేల్, అక్టోబర్ 7 (నంది పత్రిక):** బద్వేల్ పట్టణంలోని కోటవీధి యూపీహెచ్సీ పరిధిలో మంగళవారం ఆశా మీటింగ్ జరిగింది. ఈ సమావేశం మలేరియా సబ్యూనిట్ ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలని సూచించారు.ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల జబ్బులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. మలేరియా సబ్యూనిట్ ఆఫీసర్ ఐ. సుబ్బరాయుడు మాట్లాడుతూ లార్వా నిర్మూలన కార్యక్రమాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. ప్రతిరోజు వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో పడేసిన టైర్లు, కూలర్లు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకూడదని, వాటిని గుర్తించి శు భ్రపరచాలని సూచించారు. దోమల నివారణ కోసం వేపాకు పొగ వేయడం, దోమతెరలను ఉపయోగించడం, నిండు వస్త్రాలు ధరించడం శ్రేయస్కరమని తెలిపారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, తడి ప్రదేశాల్లో బ్లీచింగ్ పొడి చల్లాలని సూచించారు.అలాగే బాలబాలికలకు వ్యక్తిగత శుభ్రత, త్రాగే నీరు, భోజనం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ ఎస్. శ్రీరామయ్య గ్రామాల సందర్శించి జ్వరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ భారతమ్మ, లక్ష్మీదేవి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి వ్యక్తిపై దాడి కాదు రాజ్యాంగ యంత్రంపై దాడి

### కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో దాడికి నిరసనగా ధర్నా

**కర్నూలు నంది పత్రిక....** పాలకుల చేతగాని తనమే ప్రజాస్వామ్య అపహాస్యానికి కారణమని కెవిపిఎస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు విమర్శించారు. మంగళవారం కెవిపిఎస్ సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి పై అవమానకరమైన దాడికి నిరసనగా కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం భాస్కర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కార్యదర్శులు ఎం విజయ్, ఆర్ నరసింహులు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు దేశంలో మతం పేరుతో ఉన్మాదం పెరిగిపోతోందని వారు విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయాల్సినటువంటి పాలకులే నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు అన్న చందంగా సనాతనం సనాతనం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. ఉత్తరప్రదేశ్ లోని ఖజరహో ప్రాంతంలో ఉన్న శిల్పం కిందపడిందంటూ వచ్చిన కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతుండగానే షూ తో విసరడం అన్నది రాజ్యాంగ యంత్రం పై జరిగిన దాడిగా వారు అభివరి?ంచారు. చనిపోయిన భర్తతో పాటు భార్యను అంట పెట్టడం ఆనాటి సనాతనమని, సముద్రాన్ని దాటకపోవడం ఆనాటి సనాతనమని, గోసి పెట్టుకుని బతకడం ఆనాటి సనాతనమని మరి వాటిని కొనసాగిస్తున్నారా లేక సంస్కరించుకున్నారా అని వారు ఎద్దేవా చేశారు. మతాల్ని ఆచారాన్ని ఎవరు సంస్కరించాల్సిన అవసరం లేదని, వాటిని ఎవరు బజారుకేయకుండా ఉంటే చాలన్నారు. సనాతన రక్షకులుగా మీదేసుకొని తిరుగుతున్న రాష్ట్ర పాలకులు దేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తారా లేక వ్యతిరేకిస్తారా తేల్చాలన్నారు. నాటి మనువాదం దళితులను అంటరాని వాళ్ళుగా చూపి చదువుకు, ఆస్తికి, అవకాశాలకు దూరంగా ఉంచిందని, నేడు భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి దళితులు ఏ స్థాయిలో ఉన్న దాడులు దౌర్జన్యాలు చేస్తామన్న దానికి సంకేతమాని వారు విమర్శించారు. నూటికి 70 శాతం గా ఉన్న దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు మహిళలు ఐక్యంగా ఇలాంటి ఉన్మాదపు చేష్టలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు న్యూ సిటీ, ఓల్డ్ సిటీ అధ్యక్షులు వై నగేష్, అబ్దుల్ దేశాయ్, కెవిపిఎస్ న్యూ సిటీ, ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఏసురాజు, రమణ, నాయకులు సుధాకరప్ప, సాయిబాబా, ప్రభాకర్, రామాంజనేయులు, కుమార్, హుస్సేనయ్య పాల్గొన్నారు.




## ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించండి

### వైద్యాధికారి విజయ వర్ధన్ రెడ్డి



**బద్వేల్, అక్టోబర్ 7 (నంది పత్రిక):** ప్రజలకు శుభ్రతపై అవగాహన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం వల్లన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తొట్టిగారిపల్లి వైద్యాధికారి విజయవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె పిహెచ్సిలో మంగళవారం ఆశ మీటింగ్ సిహెచ్ఓ చంద్రావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు లార్వా, ఫీవర్ ఇంటింటి సర్వేలు నిర్వహించాలన్నారు . లార్వా వల్లనే జ్వరాలు వస్తున్నాయ్ అన్నారు. దోమ పుట్టకూడదు , దోమ కుట్టకూడదు అన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టి తాగాలి అన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్, అబెట్ ,బ్లీచింగ్ చల్లాలన్నారు ప్రతి పాఠశాలలో శుభ్రత, శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలె సంపూర? రక్షణ అన్నారు . వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎటువంటి జ్వరాలు వచ్చిన వెంటనే పీహెచ్సీకి పంపాలని ప్రతినిత్యం ఆరోగ్య సేవలను అందించాలన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొన్నారు

## ఎపి రైతుసంఘం నంద్యాల జిల్లా 2 వ మహాసభలను జయ ప్రదం చేయండి.



కొట్లాది మందికి ఆధారమైన వ్యవసాయం రోజు రోజుకు సంక్షోభం లో కూరుకు పోతున్నది. ఆదుకోవాల్సిన పాలకులే రైతులను కార్పొరేట్ కంపెనీలకు బలి ఇవ్వటానికి కొత్త చట్టాలను తీసుకు వస్తున్నారు. ఈ పరిస్థితులను అడ్డుకోకపోతే రైతు లేని వ్యవసాయం వచ్చే కాలం రాబోతుంది. ఢిల్లీలో ఐక్య జాతీయ రైతు సంఘాలతో పోరాటాలు జరుగు తున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం( ఎపికెఎస్ ) ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో మిర్చి, పొగాకు, కోకో, పత్తి మొదలగురైతులు పండించిన అన్ని పంటలకు ప్రభుత్వం మద్ధతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆందోళనలు రైతు పక్షాన జరుగు తున్నాయి. రాబోయే రోజులలో రైతు సంక్షేమం కోసం రైతు సంఘం పనిచేస్తున్న దని, ఈ రైతు ఉద్యమాలను బలపరుచు కొనుటకై ఈ అక్టోబర్ నెల 11,12 వతేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఎపిరైతు సంఘం నంద్యాల జిల్లా 2 వ మహా సభను జయ ప్రదం చేయ వలయునని రైతులకు పిలుపునిచ్చారు.

## రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో జి.ఎస్. టి పైన అవగాహన సదస్సు.




**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 07 (నంది పత్రిక):** రుద్రవరం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్లో "సూపర్ సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించ ˇబడింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, కామర్స్ ఉపాధ్యాయిని లక్ష్మీ ఈ కార్యక్రమాన్ని సమన్వయ పరిచారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో పన్నుల ప్రాముఖ్యత, జీఎస్టీ ఉపయోగాలు, దేశ ఆర్థికాభివ ృద్ధిలో దాని పాత్రపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, అలాగే అవగాహన ర్యాలీను నిర్వహించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ స ృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ %-- "జీఎస్టీ వంటి పన్ను విధానాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెరగడం అవసరం. భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మానవుల మనుగడకు అడవులే ఆధారం

### రేంజ్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 07 (నంది పత్రిక):** మానవుల మనుగడకు అడవులు మరియు వన్యప్రాణులు చాలా అవసరమని, వాటి ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని చెలమ రేంజి పెద్ద కంబలూరు సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ తెలిపారు. డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీన, ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల, సబ్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, చలమరేంజ్ ఆఫీసర్ ఉదయ్ దీప్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల వారోత్సవాల (అక్టోబర్ 2 నుంచి 8 వరకు) సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. వారోత్సవాలలో భాగంగా చెలమ రేంజ్ పరిధిలోని రుద్రవరం మండలంలో ఉన్న మహాదేవపురం, ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే, అడవులకు దగ్గరగా ఉన్న గ్రామ ప్రజలకు ప్రసంగాలు, పోస్టర్ల ద్వారా అటవీ మరియు వన్యప్రాణుల చట్టాలపై అవగాహన కల్పించారు. అడవులు, వన్యప్రాణుల ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ కూడా నిర్వహించినట్లు కిషోర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రామారావు, నాగప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మొక్క జొన్న పంటను పరిశీలించిన ఎపి రైతుసంఘం.





## పెన్నం మీది నుండి పొయ్యిలో పడ్డట్లున్న మొక్క జొన్న రైతు. మొక్క జొన్న సాగు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - ఎపి రైతుసంఘం. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు దరతో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**బనగాన పల్లె అక్టోబర్ 7( నంది పత్రిక).** పొలం సాగు మొదలుకొని, విత్తనాలు, ఎరువులు, కూలీలు, క్రిమి సంహారిక మందులు ఇతరాత్ర ఖర్చులు భరించి, ఆరుగాలం రైతు కష్టపడి పంటలను పండిస్తున్న ఈ రోజులలో,రైతు వ్యవసాయాన్ని నమ్ముకొని తన కష్టాన్నంత దారబోసి పండించిన పంటలు చేతికోచ్చే సరికి, వాతావరణ సమస్యలు వెంటాండుతున్నాయని ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు మంగళ వారం బనగానపల్లె మండలం రామ కృషా?పురం గ్రామ రైతులను కలిసి మాట్లాడారు.రైతు సంఘం మండల నాయకులు సంధింటి గోపాల్, సంపంగి వద్దిరాజు, బాలశేఖర్, రాజశేఖర్, కేశవరావులు హాజరయ్యారు.ఈ సందర్బంగా జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం మొక్క జొన్న పంట కోత దశకు చేరుకుంది.ఒక ప్రక్క వర్షాల వల్ల మొక్క జొన్న పంట అనుకున్నంత దిగుబడి రాక,అరకొర పండిన మొక్క జొన్నలను ఆర బోసుకునే వసతి లేక, ఖరీదైన టాట్ పాలిన్స్ కొన లేక, రోడ్ల వెంట ఆరబోసుకునే దుస్థితి వల్ల,వర్షాలు వస్తే పడే ఆగచాట్లు వల్ల, రైతు పరిస్థితి "పెన్నంలో నుండి పొయ్యి లో పడ్డట్లు" ఉందని అన్నారు. మంగళ వారం బనగాన పల్లె మండలం రామక ృషా? పురం గ్రామంలో మొక్కజొన్న పంట పండించిన రైతులతో కలిశారు.ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాలు 2 వేల 4 వందలు రూపాయలు మద్దతు ధర ప్రకటించిందే తప్ప, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ్యక పోవడంవల్ల, ఎప్పుడు వాన వస్తుందో అని, వాన వస్తే మా పంట తడిసిపోతుందో అనే దిగాలుతో రైతులు ఉన్నారన్నారు. ఈ పరిస్థితి జిల్లా అంతటా మొక్క జొన్న రైతులతో ఉందన్నారు. ఇదే అదునుగా వ్యాపారస్తులు వచ్చి, మీ మొక్కజొన్నలలో తడి ఉన్నదని,క్వింటా 17, 18 వందల రూపాయల కైతే కొంటామని, ఏ రోజు ధర ఆ రోజుదే అని వ్యాపారస్థులు అంటున్నారని అన్నారు.పాలక ప్రభుత్వం ఈ దలారీ వ్యవస్థను రూపు మాపి,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలు 2 వేల 4 వందలు రూపాయలు ధరతో కొనాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులందరూ ఐక్యమై ప్రభుత్వం పై వత్తిడి పెంచి, ప్రభుత్వమే మొక్క జొన్నకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి పంటలను కొనుగోలు చేయుటకు రైతలందరూ ఐక్యమై సాధించుకోవా లన్నారు.రైతుపక్షాన ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అండగా నిలబడుతుందని నిరంతరం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమలో రైతు సంఘం నాయకులు ఎ. రాజశేఖర్,శేఖర్, నాగేంద్ర, సుబ్బరాయుడు, గోవిందు బి. నాగేంద్ర,విజయుడు రైతులు పాల్గొన్నారు.

# రామాయణ మహా కావ్యాన్ని రచించి మానవాళికి అందించి సన్మార్గాన్ని నిర్దేశించిన ఆదర్శప్రాయుడు మహర్షి వాల్మీకి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 7 నంది పత్రిక** రామాయణ మహా కావ్యాన్ని రచించి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది అన్నారు. పుణ్యభూమి, కర్మభూమి మన భారతదేశమని, రామాయణం మన పూజ్య గ్రంథమన్నారు. అంతటి గొప్ప గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి అన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు 24వేల శ్లోకాలు రాశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, సిబ్బంది, పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా దీపావళి టపాసులు అమ్మకాలు నిర్వహించే షాపులపై చర్యలు తప్పవు..

## షాపులలో మందు గుండు సామాగ్రి అమ్మకానికి పిల్లలను, బాల కార్మికులను వినియోగిస్తే నిబంధనల మేరకు చర్యలు తీవ్రంగా ఉంటాయి... లైసెన్సు లేకుండా ఏ విధమైన టపాసులు తయారుచేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక... గతంలో లైసెన్సులు పొంది ప్రస్తుతం రెన్యువల్ కానీ ముందుగుండు సామాగ్రి షెడ్లను క్షేత్రస్థాయిలో పోలీస్, రెవిన్యూ శాఖలు విధిగా తనిఖీసి ధ్రువీకరించాలి... నిబంధనలు మీరిన మందు గుండు సామాగ్రి తయారీ, అమ్మకం షాపులపై చర్యలకు అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదు... ఏదైనా సంఘటన జరిగితే చర్యలు తీవ్రంగా ఉంటాయని అధికారులకు హెచ్చరిక... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 7, నంది పత్రిక** జిల్లాలో దీపావళి టపాసులు తయారీ, అమ్మకాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిబంధనల మేరకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు దీపావళి టపాసులు తయారీ, అమ్మకాలకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోని విధంగా నిర్వహించుకోవడానికి అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టాలని ఆదేశించారు. దీపావళి పిల్లలకు, పెద్దలకు ఎంతో సంతోషాన్నిస్తుందని, అలాగే అనుకోని సంఘటనలకు కూడా ఆస్కారం ఉందన్నారు. ముందస్తు చర్యలతో అధికారుల అప్రమత్తత ఎంతో అవసరం అన్నారు. లైసెన్సు లేకుండా ఏ విధమైన టపాసులు తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో లైసెన్సులు పొంది ప్రస్తుతం రెన్యువల్ కానీ మందు గుండు సామాగ్రి తయారీ షెడ్లను క్షేత్రస్థాయిలో పోలీస్, రెవిన్యూ శాఖలు విధిగా తనిఖీచేసి, ధ్రువీకరించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా దీపావళి టపాసులు అమ్మకాలు నిర్వహించే షాపులపై చర్యలు తప్పవు అన్నారు. షాపులలో మందు గుండు సామాగ్రి విక్రయించేందుకు సహాయంగా పిల్లలను, బాల కార్మికులను వినియోగిస్తే నిబంధనల మేరకు చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. అలాగే నిబంధనలు మీరి మందు గుండు సామాగ్రి తయారీ, అమ్మకం షాపులపై చర్యలకు అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదన్నారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో ప్రతి చిన్న విషయానికి ముందు గుండు సామాగ్రి పెద్ద ఎత్తున పేల్చడం జరుగుతున్నదని ఇది సరైనది కాదన్నారు. వాతావరణం కాలుష్యంతో పాటు, చిన్నారులకు, వృద్ధులకు, పశుపక్షాదులకు తీవ్రమైన శబ్దాలు అనారోగ్యాన్ని, ఆందోళనని కలిగిస్తాయన్న ఆలోచన ప్రతి ఒక్కరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీపావళి పండుగ రోజున తప్ప, మిగతా కార్యక్రమాలకు మందు గుండు సామాగ్రి వినియోగించోద్దని సూచించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ నిబంధనల మేరకు దీపావళి టపాసుల షాపులను నిర్వహించాలని, తనిఖీలలో లోటుపాట్లు ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖలు ఉమ్మడి తనిఖీలు ఉంటాయని, చిన్నపిల్లలను టపాసులు విక్రయించే షాపులలో ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, దాసి రాజు, ఎస్.బి సిఐ వి వి ఎన్ సత్యనారాయణ, డిపిఓ రామనాథరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ జి స్వాతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎనలిస్ట్ సిహెచ్ తేజస్వి, భీమవరం సహాయం మున్సిపల్ కమిషనర్ రాంబాబు, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ వై.వి జానకిరామ్, అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ వి.వి.నాగరాజరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ పాఠశాల టాపర్గా నిలిచిన విద్యార్థినికి ఆర్థిక సాయం..



**దొర్నిపాడు అక్టోబర్ 7 నంది పత్రిక** దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గత ఏడాది జరిగిన ఎస్ఎస్ఎస్సి పరీక్షలలో పాఠశాల టాపర్గా నిలిచిన ఏం వరలక్ష్మి అనే విద్యార్థినికి మంగళవారం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందరరేగా కంపెనీ డీజీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. స్కూల్ టాపర్ గా నిలిచిన వరలక్ష్మికి అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తామని గతంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారికి ఈ ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ. ఎస్. ఎం పట్నం మోహన్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికీ స్పూర్తిదాయకం. ఏలూరు జిల్లాలో వాల్మీకి మహర్షి జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి.- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబరు 07:నంది పత్రిక** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ముఖ్యఅతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, మహర్షి వాల్మీకి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందరరేగా జిల్లా కలెక్టరు** కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నేడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా రాష్ట్రం అంతా ఘనంగా జరుపు కుంటున్నారని, రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతారాములు సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబవిలువలు నుంచి పాలనా సూత్రాలు వరకు నేటితరం నుండి రాబోయే అన్నితరాలు వారికి ఎంతో సూార్తిదాయకం అన్నారు. సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం జన్మజన్మలు రుణపడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందని, వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో ఏడు కాండములుతో మానవాళికి అదుతేమైన రామాయణం కావ్యాన్ని అందిచారని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఎళీళీషులు అవుతారని వాల్మీకి జీవిత చరిత్ర మనవందరికీ తెలియ చేస్తుందన్నారు.మహానీయులు వాల్మీకి జీవితాన్ని మనమంతా ఆదర్శంగా, సూార్తిగా తీసుకుని వారి అడుగు జాడల్లో నడిచి తమజీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలన్నారు. మొట్టమొదటి శ్లోకం మనకు అందించిన మహానీయుడు మనమహర్షి వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్పూర్తితో జీవించాలని అన్నారు. వేల సంవత్సరాలు క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని అన్నారు. కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి టి.వెంకటేశ్వర రావు, బిసి కార్పొరేషన్ ఇడి పుష్పలత, జిల్లా కలెక్టరేటు, బిసి కార్పొరేషన్, వివిధ శాఖలు ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు ..




# భావితరాలకు ఆదర్శనీయులు.. మహర్షి వాల్మీకి !



## జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమహర్షి వాల్మీకి జయంత్యుత్సవం

**కడప, చీఫ్ బ్యూరో అక్టోబర్ 7 నంది పత్రిక** భారతీయ ఇతిహాసాన్ని, మానవ సంబంధాలు, కుటుంబ విలువల సారాంశాన్ని అపురూపమైన రామాయణ గ్రంథంగా సమాజానికి అందించిన 'వాల్మీకి మహర్షి' భావితరాలకు ఆదర్శనీయం అని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. ఆశ్వీయుజ శుద్ధపౌర?మి అయిన మంగళవారం.. కడప కలెక్టరేట్ వుల్ని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా బీసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. విశ్వేశ్వర నాయుడు తోపాటు రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలక ృష? యాదవ్, ఎస్డీసి వెంకటపతి, జిల్లా బీసీ కార్పోరేషన్ ఈడి జయసింహ, జిల్లా బీసీ వెలేరే అధికారి అంజల హాజరయ్యారు. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ.. భారతీయ చరిత్రలో సంస్క ృత భాషలో పద్యాల రచన రామాయణంతోనే మొదలయ్యిందని.. ఆ ఘనత ఒక్క వాల్మీకి మహర్షికే దక్కుతుందన్నారు. సంస్క ృతంలో పద్యాలు రాసిన తొలికవి కూడా.. ఆ మహానేయులేనన్నారు. వాల్మీకి చరితం గురించి డిఆర్వో వివరిస్తూ.. పూర్వం ప్రచేతస అనే ఎళీళీషికీ జన్మించిన వాల్మీకి మహర్షి అసలు పేరు. రత్నాకరుడు అని.. చిన్నతనంలో ఆడుకునేందుకు అడవిలోకి వెళ్లి.. తప్పిపోయారన్నారు. అదే సమయంలో వేటకు వచ్చిన ఒక బోయ (వేటగాడు) వాడు.. రత్నాకరుడిని అక్కున చేర్చుకుని పెంచారు. ఈ నేపథ్యంలో కుటుంబ జీవనం కోసం వేట వ ృత్తిని చేపట్టడం జరిగిందన్నారు. ఒకానొక సందరరేలో.. "తాను చేసే కిరాతక వ ృత్తిలో పాపాన్ని మీరు కుడా పాలు పంచుకుంటారా.." అని తన కుటుంబ సభ్యులను అడిగినప్పుడు.. ఏ ఒక్కరూ అంగీకరించలేదు. ఆ మరుక్షణమే రత్నాకరుడు పరివర్తన చెంది.. తాను మాత్రమే ఎందుకు ఈ కిరాతక వ ృత్తిధర్మంతో పాపాన్ని ఒడికట్టుకోవాలి..?? అనే ఆలోచనతో.. శ్రీరామ జపాన్ని జపిస్తూ... కొన్నేళ్ల పాటు అకుంఠిత దీక్షతో.. తపస్సు చేశారు. తన చుట్టూ చీమలపుట్ట పెరిగినా.. దీక్ష ను విరమించలేదన్నారు. మానవీయ సంబంధాలు, కుటుంబ వ్యవస్థకు సంబంధించి అదుతేమైన నిర్వచనాన్ని.. రామాయణ మహా గ్రంథం ద్వారా చాటి చెప్పిన ఆదర్శప్రాయులు వాల్మీకి మహర్షి అన్నారు. రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ బాలక ృష? యాదవ్ మాట్లాడుతూ.. అకుంఠిత దీక్ష, పట్టుదల, ఏకాగ్రతకు నిలువెత్తు నిదర్శనం వాల్మీకి మహర్షి అన్నారు. ఆయన జీవిత చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమన్నారు. వేలాది సంవత్సరాల క్రితం ఆయన రచించిన రామాయణ మహా గ్రంథాన్ని యావత్ మానవాళికి ఆదర్శవంతంగా నిలిచిందని, సమాజానికి చక్కటి విలువలతో కూడిన సందేశాన్ని అందించిన మహాఎళీళీషి మహర్షి వాల్మీకి అని ఆయన కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో వాల్మీకి జయంత్యుత్సవాలను నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందరరేగా.. కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు రామాయణ ప్రాశస్త్యం, వాల్మీకి పురాణం, సమాజంలో వాల్మీకి వర్గాల పరిస్థితులు, రిజర్వేషన్ మొదలైన అంశాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 7 నంది పత్రిక** మంగళవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిఆర్డిఏ, పశుసంవర్ధక శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈ సంవత్సరం యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ కింద జిల్లాకు 1,419 యూనిట్లు మంజూరు కావడం జరిగిందని, ఎస్ హెచ్ జి మహిళలు వీటి స్థాపన ద్వారా ఆర్థిక పురోభివ ృద్ధి సాధించాలన్నారు. పెరటి కోళ్లు, ఎద్దులు, దూడలు, పాడి గేదెలు, మేకలు పెంపకం యూనిట్లు, మినీ పౌల్ట్రీ ఫారం, గొర్రెల, పొట్టేళ్ల యూనిట్లు నెలకొల్పడం ద్వారా ఆర్థిక ప్రగతి సాధించాలని లబ్ధిదారులను కోరారు. వీటి కొనుగోలుకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పాల దిగుబడి తక్కువగా ఉందని, పాల దిగుబడి పెంచేందుకు మేలు జాతి ఆవులు, గేదెలు, కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పక్క రాష్ట్రాల నుండి కాకుండా సమీప జిల్లాల నుండి, మన జిల్లా వాతావరణానికి అనువుగా ఉండే ఆవులు, గేదెలు, కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. వివిధ యూనిట్ల స్థాపన ద్వారా లబ్ధిదారులకు అదనపు ఆదాయం వచ్చే విధంగా అధికారులు వారికి ప్రత్యేక సూచనలు, సలహాలు అందించాలన్నారు. మన జిల్లా అభివ ృద్ధి రేటు తక్కువగా ఉందని, జిల్లాలో నూతన పరిశ్రమలు, వివిధ రంగాలలో నూతన యూనిట్లు స్థాపన ద్వారా వ ృద్ధిరేటు పెంచుకోవచ్చు అన్నారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ద్వారా పాడి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు పెంపకం ద్వారా లబ్ధిదారులకు అదనపు ఆదాయం లభిస్తుంది అన్నారు. ఈ దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగుకు ప్రోత్సహించాలని, రైతాంగానికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎల్.కె.సుధాకర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జవ్వాది హుస్సేన్, డిపిఎంలు ఎస్.కృష?కుమారి, డి.వెంకటేశ్వరరావు, ఎం.బాలాజీ, జిల్లాలోని అన్ని మండలాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార శాఖ, భీమవరం నుండి జారీ చేయడమైనది.

# బండి ఆత్మకూరులో వన్యప్రాణి వారోత్సవాలు




**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 7:** వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఎస్టిఆర్ నంద్యాల డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, నంద్యాల ఫారెస్ట్ రేంజ్ అధికారి సి జెడ్ నాసిర్ ఝా మార్గదర్శకత్వం లో బండి ఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో వన్యప్రాణుల సంరక్షణ మరియు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులకు అటవీ చట్టాల ప్రాధాన్యతను తెలియజేస్తూ అక్రమంగా అడవిలో ప్రవేశించడం, చెట్లు నరకడం, వన్యప్రాణులను వేటాడడం,ఉచ్చులు వేయడం,వన్నె ప్రాణుల మాంసం కొనుగోలు, లేదా విక్రయించడం వంటి చర్యలు కఠినంగా శిక్షార్హ మని హెచ్చరించారు. ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అడవికి సమీప గ్రామాలలో హెచ్చరిక పోస్టర్ల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించారు. వన్యప్రాణులను రక్షించడంలో ప్రజలు కూడా అటవీ శాఖకు సహకరించాలని వేటగాళ్ల వివరాలను తెలియజేస్తే వారి పేర్లు గొప్పంగా ఉంచి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మోడల్ హైస్కూల్ విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్స్ మరియు ఎస్ ఏ రైటింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ఆబుదుర్ రాఫీ, గాలి చెన్నయ్యపాలెం నారాయణపురం గ్రామాలకు చెందిన ఎఫ్ఎస్ఓ లు నాగరాజు, కాశీం నాయక్, ఎఫ్ బి ఓ లు హైమావతి, ప్రసన్న, ప్రొటెక్షన్ వాచర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక బ ృందం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సేవలో -టేకూరి



## నిరుపేద వృద్ధ దంపతుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**పాములపాడు అక్టోబర్ 7 (నంది పత్రిక):-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల. టేకూరి కృష?డు కుమారుడు నిత్య సమాజ సేవకుడు %ఆ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఏపీలో మొట్టమొదటిసారిగా పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు కార్యక్రమానికి బానకచర్ల గ్రామంలోనీ, ఒక నిరుపేద వ ృద్ధ దంపతుల కుటుంబాన్ని దత్తత తీసుకొని, ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెలితే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ %ఆ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు సింగపూర్ పర్యటనలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావుకు పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు పథకం కింద ఒక నిరుపేద కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరడం జరిగింది. వారు కోరిన విధంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు దానిని వెంటనే అమలు చేయాలని పూనుకొని, ఒక నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించాలని నిర?యం తీసుకొని, బానకచర్ల గ్రామానికి చెందిన సుంకురూ.రామారావు అను వ ృద్ధ దంపతులకు ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈరోజు ప్రపంచ నివాస దినోత్సవం రోజున వారి ఇంటి నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొని, నిరుపేద వ ృద్ధ దంపతులకు ధైర్యంగా ఉండాలని, మీకు అండగా నేను ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమావేశ సేవకుడు డాక్టర్ టేకురి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు కార్యక్రమని అన్నారు. ఈ పి4 ద్వారా ఎవరైనా మంచి సేవా గుణము కలిగిన ఉన్నత స్థానంలో ఉన్న వారు ఒకరు ఒక నిరుపేద కుటుంబాన్ని దత్తత వారి ఆర్థిక పురోగతిని పెంచి ధనవంతులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. కనుక అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక నిరుపేద కుటుంబాన్ని దత్తత తీసుకొని వారి జీవన నైపుణ్యాలను పెంచడానికి సహకారమందిస్తే మన ఆంధ్రప్రదేశ్ స్వర్గాంధ్రగా విరజిల్లుతుందన్నారు. దివ్య ఖురాన్ లో, వేదాలు ఉపనిషత్తులలో, బైబిల్లో చెప్పిన విధంగా ఆకలితో ఉన్న వారికి పట్టెడు అన్నం పెట్టమని ఉందన్నారు. మనము పేదలకు సహాయం అందిస్తే, ఆ దేవుడు కూడా మనకు పది రెట్లు ఆదాయం వచ్చే విధంగా సంత ృప్తిని ప్రసాదిస్తాడని అన్నారు. ఈ విధంగా ఉన్నవారు లేనివారికి సహాయం చేస్తే మన రాష్ట్రంలో కాదు, మన దేశంలో, ప్రపంచంలో పేదల ఆకలి చావులు ఉండమన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందులో నేనుండాలని నేను జీవితాంతం కోరుకుంటానన్నారు. అందుకోసమే నేను గత 21 సంవత్సరాలుగా మా వేంపెంట గ్రామము మొదలుకొని సింగపూర్ దేశం వరకు రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకతీతంగా పేదరిక నిర్మూలన కోసం, పేదల అభ్యున్నతి కోసం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన తెలుగుదేశం పార్టీ మండల,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఆ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు గొప్ప సేవాగుణానికి అభినందిస్తూ, క ృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన గొప్ప గొప్ప పదవులు చేపట్టి పేదలందరికీ ఆపద్బాంధవుడిగా ఆపన్నాస్తాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుబండ్లమూరీ.చంద్రశేఖర్, చిట్టి.నాగార్జున రెడ్డి, అంబరపు.నారాయణ గౌడ్, నాగేశ్వర రావు, గోపాల్ రెడ్డి,గట్టు.లింగేశ్వర్ గౌడ్, మోతే.శివలింగం, బోనపల్లె. సత్యరాజ్, సుబ్బారావు,బోనపల్లె.వినయ్ కుమార్, బొమ్మ.రాజేష్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పర్యటించడం జరిగింది.



# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని ఆయా గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి సోదరి సోదరి మనులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని వాల్మీకి నగర్లో పురోహితుడు లక్ష్మీనరసయ్య శర్మ వాల్మీకులతో కలసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన చిత్రపటాన్ని గ్రామ నలుమూలల ఊరేగింపు చేసి వేడుకలు జరుపుకున్నారు. మండల పరిధిలోని గువ్వలకంట్ల గ్రామంలో బ్రహ్మంగారి నగర్ నందుకూడా వాల్మీకులు ఆయన జయంతి వేడుకలను జరుపుకొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఆయన .జీవిత చరిత్రను ప్రజలకు వివరించారు. ఆయన రాసిన రామాయణాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని వక్తలు పేర్కొన్నారు.

# మహిళలు చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణించగలరు

### చదలవాడ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 7,నంది పత్రిక** జిల్లాలో అక్షరాంధ్ర ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించినటువంటి ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమం నందు ఉత్తీరు?లైన వారికి సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేపట్టిన ఉల్లాస్ అక్షరాస్యతా కార్యక్రమంలో డిఆర్డిఏ లో ఉన్నటువంటి నిరక్షరాశులయిన మహిళలకు చదువు నేర్పించి తర్వాత పరీక్ష రాయించి, ఉత్తీరు?లైనటువంటి లెర్నర్స్ కి ఆయా మండలాల ఏపిఎంలకు నేడు అందజేయడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు చదువుకుంటేనే అన్ని రంగాల్లో రాణించగలరని, నిరక్షరాస్యులుగా ఉన్నవారు ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న విద్యను అందిపుచ్చుకుని అక్షరాస్యులు కావాలని సూచించారు.జిల్లా వయోజన విద్యనోడల్ అధికారి కె వి వి సత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం పశ్చిమగోదావరి జిల్లాలో 3,930 మంది డ్వాక్రా గ్రూపులలో మహిళలకు అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించగా వారిలో 3,895 మంది చదువు నేర్చుకుని ఉత్తీరు?లై సర్టిఫికెట్లను సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఎమ్మెస్ ఎస్ వేణుగోపాల్, డిపిఎంలు, ఏపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# దాడి ఘటనలో వ్యక్తిపై కేసునమోదు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని జి.వీరాపురం గ్రామంలో సోమవారం పూజల విషయంలో జరిగిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జయశేఖర్ మంగళవారం తెలిపారు. వీరాపురం గ్రామంలో ముందుగా బ్రహ్మంగారి ఆలయంలో మొదట పూజలు చేయలేదని కమ్మరి శ్రీనివాస ఆచారి గ్రామ పెద్ద రమణారెడ్డి బడిసెతో దాడి చేసిన ఘటనలో శ్రీనివాస ఆచారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కర్నూలు లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు రమణారెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

# ఆర్ ఓ ఆర్ రికార్డులు మాయం.

### విచారణకు తహసిల్దార్ ఆదేశం



**శిరివెళ్ల :(నంది పత్రిక)** - సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామ పరిధిలో ఆర్ ఓ ఆర్ రెవెన్యూ రికార్డులు మాయం అయినట్లు తాసిల్దార్ విజయశ్రీ కి మంగళవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 50 మరియు 51 సర్వే నెంబర్లలోని పొలం యజమానుల వివరాలు భూమి వివరాలకు సంబంధించిన ఆర్ఓఆర్ రికార్డులు మాయం చేశారని ఫిర్యాదు అందడంతో తాసిల్దార్ విజయ శ్రీ డిప్యూటీ తాసిల్దార్ కుమార్ మండల సర్వేయర్ మల్లయ్యకు గ్రామ విఆర్ఓ తదితర అధికారులను విచారణకు ఆదేశించారు. విచారణ నిమిత్తం కామినేనిపల్లె గ్రామంలోని సచివాలయ భవనంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అధికారులు నివ్వెరపోయారు. రెండు సర్వే నెంబర్లు కనిపించలేదని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా అసలు విషయం బట్టబయలు అయింది. కేవలం 1 నుండి 51 వరకు సర్వే నెంబర్ల వివరాలు ఉన్న ఆర్ఓఆర్ లో పేజీలు మాయం అయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. రెండు సర్వే నెంబర్లు మాత్రమే కనిపించలేదని అనుకుంటే తీరా 1 నుంచి 51 వరకు సర్వే నెంబర్లు గల పేజీలు కనిపించడం లేదని మాయం అయ్యాయని గ్రామస్తులు విస్మయం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ రికార్డులు 1 నుండి 51 వరకు రీసర్వే నిమిత్తం విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు అప్పగించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ మరియు మండల సర్వేయర్ మల్లయ్య పేర్కొన్నారు. విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే రీ సర్వే పూర్తి చేశారా లేక రికార్డులు ఎక్కడ ఉన్నాయన్నది ఏం చేశారు ఒకవేళ రికార్డులు మొదటి నుంచి లేకపోతే తన పైస్థాయి అధికారులకు షరీఫ్ ఎందుకు సమాచారం ఇవ్వలేకపోయారని కామినేని పల్లె గ్రామస్తులు ప్రశ్నించారు. కామినేని పల్లె గ్రామ పరిధిలోగల 1 నుంచి 51 సర్వే నెంబర్లు రీ సర్వేలో భాగంగా బాధ్యత తీసుకున్న సర్వేయర్ షరీఫ్ ఆ పేజీలు ఎక్కడ ఉన్నాయో ఎలా మాయమయ్యాయో సమాధానం చెప్పాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే సర్వే చేశారా అని రికార్డులు మాయం అయిన సంఘటనపై షరీఫ్ ను సంజయసి కోరి అధికారులు సమాధానం చెప్పాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. 200 సంవత్సరాల కు పైగా భారతదేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకులు రెవెన్యూ రికార్డులను సర్వే చేసి భద్రపరిచి మనకు అప్పగించారే గాని వారు ఏనాడు భూములకు సంబంధించిన రికార్డులు మాయం చేయలేదని నేడు ఎలా మాయం అయ్యాయో అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైల పర్యటనను విజయవంతం చేద్దాం.

**తన ఆహ్వానం మన్నించి శ్రీశైల శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనంకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 07. (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ప్రముఖ శైవక్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటై భూ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను తన ఆహ్వానం మేరకు దర్శనం చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం వస్తున్నారని తన ఆహ్వానం మన్నించి శ్రీశైలం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు మేడా మురళీధర్, రేఖా గౌడ్ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలుకగా, అర్చకులు, వేదపండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, చైర్మన్ రమేష్ నాయుడు, సభ్యులు మేడా మురళి, రేఖలకు స్వామి, అమ్మ వార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం, స్వామి, అమ్మవార్ల చిత్రపటంలు అందించి ఆశీర్వదించారు. శ్రీశైలంలోనే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్, శ్రీశైలదేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, తదితర జిల్లా ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయముతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటనను విజయవంతం చేద్దాం అని కోరారు. ఇప్పటికే అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి శ్రీశైల పర్యటనవిజయవంతంపై సమీక్షా చేశారని, తిరుమల తిరుపతి దేవస్థానంలా శ్రీశైల దేవస్థానంను కూడా అభివ ృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలనీ, ప్రధానమంత్రి ద్వారా శ్రీశైల దేవస్థానంకు సహాయ సహకారం, నిధులు కోరుదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.



# సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాభివ ృద్ధికోసం సొంత ఆదాయ వనరులు సమకూర్చుకొనుటపై శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ మేరి, ట్రైనర్లు పార్థసారథి, చిన్నస్వాములు గ్రామ పంచాయతీలలో సొంత వనరులను పన్నులు. సేవాచార్జీలు, అద్దెలు, లీజులు, రుసుములు వంటి స్థానిక వనరుల నుండి స్వయంగా ఏలా ఆదాయాన్ని సేకరించాలన్న విషయాలను డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సర్పంచులకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి అధికారి గ్రామాభివ ృద్ధికి కృషిచేయాలని అన్నారు.

# భవిష్యత్ తరాలకు శ్రీరామచరితను అందించిన మహర్షివాల్మీకి.







**వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో వినిపిస్తా.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 07. (నంది పత్రిక ): భవిష్యత్ తరాలకు ఆదర్శ మూర్తి శ్రీరామచరిత్రను అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి అని, వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రస్తావించి వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చేలా క ృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామం పోలేరమ్మ గుడి సమీపంలో మండల వాల్మీకి సంఘం సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చరిత్ర నేటితరం వారు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, ఆదర్శ మూర్తి శ్రీ రాముడు చరిత్రను భవిష్యత్తుతరాలకు అందించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు, వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చాలని తాను పార్లమెంట్ వేదిక ద్వారా మీకోసం పనిచేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం సున్నిపెంట పోలేరమ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ పక్కిరప్ప, దాసరి మల్లికార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాలపై వైసీపీ డైవర్స్ రాజకీయాలు

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 07. (నంది పత్రిక ):నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంట్లో మంగళవారం సాయంత్రం 17 మెడికల్ కళాశాలలపై వైసీపీ తప్పుడు ప్రచారం ను తిప్పి కొడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గత వైసీపీ జగన్ అసమర్థత పాలనను తూర్పారబాట్టారు. డైవర్స్ పాలటెక్స్ రాజకీయాలు పక్కన పెట్టి ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన విజయవంతం చేసి రాష్ట్రానికి నిధులు తెచ్చుకొని అభివ ృద్ధి చేసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# సమాజానికి వాల్మీకి బోధనలు ఆచరణీయం.

**- వడ్డెమాన్ లో నివాళులర్పించిన వాల్మీకి సోదరులు**



నందికొట్కూరు అక్టోబర్ 7(నంది పత్రిక ) శ్రీరామచంద్రుని దివ్య చరిత్రను అందించిన గొప్ప మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని నేటి సమాజానికి ఆయన బోధనలు ఆచరణీయమని వాల్మీకి సోదరులు తలారి గజేంద్రనాయుడు , బోయ రామచంద్రుడు ,రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వడ్డెమాన్, అల్లూరు, మల్యాల తదితర గ్రామాలలో వాల్మీకి ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి సందర్భంగా పురవీధుల గుండా వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగిస్తూ భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వడ్డెమాన్ లోని వాల్మీకి గుడిలో మహర్షికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రామాయణాన్ని రచించిన గొప్ప మహర్షి వాల్మీకి అన్నారు. ప్రపంచానికి జ్ఞాన జ్యోతి చూపించిన కారుణ్య మూర్తి వాల్మీకి మహర్షి అన్నారు . వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శవంతమైందని ఆయన అందించిన గొప్ప గ్రంథం రామాయణం అని నేటి తరాలకు ఆయన స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు రామచంద్రుడు , తలారి గజేంద్రనాయుడు, విజేయడు,ఎద్దుల స్వామన్న, గణ, అల్లి, రామాంజనేయులు, మద్దిలేటి , వాల్మీకి సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా గోడౌన్లలో భద్రత నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి చెరుకూరి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైఎస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, అక్టోబర్ 07 :నంది పత్రిక బాణసంచా గోడౌన్ల నిర్వాహకులు ఫైర్, భద్రతా నిబంధనలు(సేఫ్టీ మెజర్స్) ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ రూమ్ హాలులో దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా స్టాళ్ల అనుమతులు, భద్రతా చర్యలు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై..జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లతో కలసి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్స్, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ డివిజన్ లలో బాణసంచా దుకాణదారులకు లైసెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, అన్ని రకాల భద్రత చర్యలను తప్పక పాటిస్తూ.. సంప్రదాయ పండుగను సంతోషంగా నిర్వహించుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. కమ్యూనిటీ ఓపెన్ ఏరియాలలో క్రాకర్స్ వినియోగించేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో పిల్లలకు టపాసుల వినియోగం, భద్రతపై అవగాహన పెంచాలన్నారు. అలాగే ప్రజలందరూ సేఫ్టీ మేజర్స్ పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖలు ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండాలన్నారు. అలాగే కమర్షియల్ టాక్స్ అధికారులు అన్ని డివిజన్లోని ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మండల అధికారులతో సమావేశం నిర్వహించి భద్రత ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. అలాగే అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి లైసెన్స్ పర్మిషన్లు తదితర అంశాలపై సడన్ విసిట్లు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ఇల్లీగల్ స్టోరేజ్ పాయింట్లు కనపడితే వెంటనే వాటిని చీజ్ చేసి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే లోకల్ క్రాకర్స్ తయారీ వంటి వాటిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే 102,మెడికల్ క్యాంపులను అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో.. బాణసంచా విక్రయ కేంద్రాలకు పరిమిత సంఖ్యలో అనుమతులు ఇవ్వాలని సంబందిత అధికారులకు సూచించారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సంబందిత మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో.. ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్,సాయి శ్రీ,చెన్నయ్య జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ సాయి ధర్మా రావు,అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ ,మున్సిపల్ కమిషనర్లు, ఫైర్, రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నందికొట్కూరు పట్టణంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.



నందికొట్కూరు అక్టోబర్ 7( నంది పత్రిక ) పట్టణంలోనీ స్థానిక వాల్మీకి నగర్ నందు మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు బోయ శేఖర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి గొప్ప ఆదికవి రచయిత వాల్మీకి రచించినటువంటి రామాయణం మానవవికాసానికి ద ృఢత్వానికి స్థిరత్వానికి శారీరక ద ృక్పథానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించినటువంటి రామాయణం మానవ మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, లాయర్లు వెంకట రాముడు, వెంకటేశ్వర్లు మరియు వాల్మీకి సంఘం నాయకులు రామానాయుడు, ఉపేంద్ర, క ృష?, శ్రీధర్ మరియు వాల్మీకి సంఘం యువకులు పాల్గొన్నారు

# శ్రీశైలం దేవస్థానంలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించిన పోలీస్ అధికారులు.

శ్రీశైలం అక్టోబర్ 07 (నంది పత్రిక ) ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా %×ఊ% ఆర్.కె రవిక ృష? %ఘూ% గారి ఆధ్వర్యంలో శ్రీశైలంలోని పరిపాలన విభాగం నందు గల మీటింగ్ హాల్ నందు భద్రత ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్, రూట్ బందోబస్తు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవలసిన చర్యలు, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన పికెట్లు మరియు చెక్ పోస్ట్ లు మరియు ప్రధానమంత్రి గారు పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.కె రవికిష? గారితో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ గారు, గ్రేహౌండ్స్ డిఐజి బాపూజీ గారు, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ ,ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అధిరాజ్ సింగ్ సింగ్ రాణా, ఈ జీ అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర బాబు, ఆత్మకూరు డిఎస్పి రాంజీనాయక్, శ్రీశైలం సీఐ ప్రసాదరావు నంద్యాల జిల్లా సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం, దేశ న్యాయవ్యవస్థను అవమానించినట్టే - ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష డిమాండ్.







ప్రొద్దుటూరు: అక్టోబర్ 7 నంది పత్రిక సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామక ృష్ణ గవాయ్ గారిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్ ను తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ఁ భాష డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలోని ఈ దుర్మార్గక చర్య అత్యంత అవమానకరంగా ఉందని, అది సకల ప్రజల న్యాయవ్యవస్థపై అవగాహనను కలిగిస్తోందని ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలో ముఖ్య న్యాయ అధికారికి రక్షణ లేక పోయిన సంఘటన దేశం మొత్తానికే సంకేతంగా నిలవొచ్చు. ఈ ఘటన దళితుల వర్గం, ఇతర బలహీన వర్గాల పట్ల ఉన్న అసమానత్వ సమస్యలను మరింత తీవ్రం చేయొదని, రాజ్యాంగంలో కోరిన సమానత్వం అంబేద్కర్ సిద్ధాంతం సరిగ్గా అమలు కావాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఇరాన్ఁ భాష చెప్పారు. అంతేకాక, సామాజిక భద్రత, కులంతో మతంతో సంబంధించి జరిగే ఇలాంటి దురద ృష్టకర సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని, నిర్లక్ష్యానికి వీలు ఇవ్వకూడదని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు వర్గ సమస్యలపై న్యాయవాదులు, పౌర సంఘాలు, ప్రజాసంఘాలు సంకల్పంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాకేష్ కిషోర్ను చట్టరీత్య చర్యలు తీసుకోవాలనీ ఇరాన్ఁ భాష డిమాండ్ చేశారు.

# 7వ చిన్న నీటి వనరుల గణన పై సమీక్షసమావేశం నిర్వహించిన..... తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్:

మర్రిపాడు అక్టోబర్ 07 నంది పత్రిక : ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 7వ చిన్న నీటి వనరుల గణన మన మండలం లో ఆగస్టు నెలలో మొదలైనప్పటికీ పురోగతి తక్కువగా ఉన్నదని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం నిర్వహించిన నీటి వనరుల గణన సమీక్షసమావేశం లో తెలియజేసారు .మర్రిపాడు మండలంలో మొత్తం సుమారు 3000 వరకు చిన్న నీటి వనరులు ఉండగా అందులో ఇప్పటివరకు 1100 మాత్రమే గణన చేసి ఉన్నారని మిగతా వాటిని ఈ వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ఈనెల 15 లోపు ఈ గణన పూర్తి చేయవలెనని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో కవిత,ఏఎస్ఓ.రామ కిషోర్,ఆర్ ఐ.సాయి కుమార్, విఆర్ ఓలు మరియు విఆర్ఏ లు పాల్గొన్నారు.



# ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా అవార్డు పొందిన ప్రభాకర్ ను సన్మానించిన కమిషనర్ బేబీ.

నందికొట్కూరు అక్టోబర్ 7( నంది దినపత్రిక) నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చేతుల మీదుగా ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడిగా నందికొట్కూరు మున్సిపాలిటీ కి చెందిన బి ప్రభాకర్ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగినది. మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం లో ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా అవార్డు పొందిన బి ప్రభాకర్ ను కమిషనర్ ఎస్ బేబీ, మరియు కౌన్సిలర్ చిన్న రాజు , మున్సిపాలిటీ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం నందికొట్కూరు పట్టణంలోనే స్వఛతే కార్యక్రమాలలో పాల్గొనే కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని వారి సేవలను ఆమె కొనియాడారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల స్వఛతే ఏర్పడి ప్రజల రోగాల బారిన పడకుండా నిరంతరం శ్రమించే శ్రమజీవి పారిశుధ్య కార్మికులు అన్నారు. అలాంటి వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం అభినందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుడి గా అవార్డు నందికొట్కూరు మున్సిపాలిటీ కి చెందినవారు బి ప్రభాకర్ కు రావడం అభినందించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమం మున్సిపాలిటీ డి ఈ, ఏ ఈ మేనేజర్ , ఆర్వో మరియు మున్సిపాలిటీ వర్కర్ భాషిత్, తదితరులు పాల్గొన్నారు.



# నగర ప్రగతే మా పథం







## రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన

### దశాబ్దాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం

### నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు చర్యలు

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు నగర ప్రగతే తమ పథమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ. 4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ కాలనీలో సీసీ రోడ్లు, 13వ వార్డులో బసవా సర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులు, 8వ వార్డులో పెద్దపదకాన మైదానం వద్ద మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనుకభాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24, 25వ వార్డులకు సంబంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా, కఠినంగా పనిచేస్తున్నారని, దీన్ని ఓర్వలేక కొందరు పనిగట్టుకుని పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎగ్జామినేషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. పట్టాల పంపిణీలో అనేక నిబంధనలు సడలించి, వేలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు కూడా బిల్లులు కూడా చెల్లించామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపి హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి విషు?మూర్తి, కార్పొరేటర్లు కైప పద్మలత రెడ్డి, కురబ పరమేష్, జె.రమణమ్మ, డిఈఈ గంగాధర్, క్రిష?లత, ఏఈ రాంమోహన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీతో ప్రజలకు ఎంతో మేలు



**మహానంది,అక్టోబర్ 07 (నంది పత్రిక):-** సూపర్ జీఎస్టీతో సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు, రైతుల వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ నూలు వెంకటరంగయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీలు నాగ భూపాల్ రెడ్డి, దొంత సుబ్రహ్మణ్యం, టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, టిడిపి గ్రామ అధ్యక్షుడు యర్రగుంట్ల బాబు, టిడిపి నాయకులు పోలిశెట్టి సుంకయ్య, పెద్ద పుల్లయ్య, జనసేన నాయకులు మహేశ్వరయ్య, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో

# జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలి

### విధి నిర్వహణలో స్పష్టత తో పని చేయాలి

### ప్రధానమంత్రి కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్

### ఆయా జిల్లా అధికారులకు కేటాయించిన విధులను పొరపాట్లకు తావివ్వకుండా సక్రమంగా నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక......** జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి రాష్ట్ర స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలని ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ ఆదేశించారు. మంగళవారం జూమ్ కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, విధులు కేటాయించిన అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి కార్యక్రమం నిర్వహించేందుకు రాష్ట్రస్థాయి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.. వీరంతా గతంలో ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమాల విధులను నిర్వర్తించిన వారన్నారు.. జిల్లాస్థాయిలో జిల్లా అధికారులకు విధులు కేటాయిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.. ఈ మేరకు రాష్ట్రస్థాయి అధికారులతో జిల్లా అధికారులు మాట్లాడి, కోఆర్డినేట్ చేసుకుని విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. విధుల నిర్వహణలో స్పష్టత కలిగి ఉండాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి ఆయా ఏర్పాట్లకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులతో మాట్లాడారు. పార్కింగ్ కు సంబంధించి 11 ప్రదేశాలు ఏర్పాటు చేశామని, ఇందుకోసం వివిధ శాఖల అధికారులను ఇన్చార్జిలుగా నియమించామని, వివిధ జిల్లాల నుండి తెప్పించిన జెసిబి లతో ఈ ప్రాంతాల్లో త్వరితగతిన లెవెలింగ్, బుష్ క్లియరెన్స్ వంటి పనులు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిఐపి లకు, వీఐపీలకు గ్రీన్ రూమ్ ఏర్పాట్లను చూడాలని జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. పబ్లిక్ మీటింగ్ దగ్గర చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర వీఐపీలకు కాన్వాయ్ వాహనాలను ఏర్పాటు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిటిసి ని ఆదేశించారు. అలాగే ప్రజల కోసం బస్సుల ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ ఎం ను ఆదేశించారు.. సేఫ్ రూమ్, స్పెషలిస్ట్ డాక్టర్స్, మెడికల్ టీమ్స్, అంబులెన్స్ తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సూపరింటెన్డెంట్, డిఎంహెచ్వో ను ఆదేశించారు. సభకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు, భోజన వసతి, పారిశుధ్యం, హెలిప్యాడ్ ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, హౌసింగ్ పీడీ చిరంజీవి, హాస్పిటాల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్వో శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి డిపిఓ భాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, డిటిసి శాంతకుమారి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం, సాయంత్రం జిల్లా కలెక్టర్ నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ కు వెళ్లి అక్కడ ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.

### భారత ప్రధాని నరేంద్ర మోది పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన....

### జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**కర్నూలు నంది పత్రిక.....** అక్టోబర్ 16న భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది శ్రీశైలం, కర్నూలుకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా మంగళవారం ఓర్వకల్లు మండలం, నన్నూరు రాగమయూరి లో బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్, హెలిప్యాడ్ ఏర్పాట్ల ను పరిశీలించారు. బహిరంగసభకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని నలుమూలల నుండి వచ్చే రూట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు , సలహాలు చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ కూలంకషంగా ఇతర అధికారులతో చర్చించారు. ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , కర్నూలు ఆర్ డిఓ సందీప్ కుమార్ , డిఎస్పీలు , సిఐలు , ఎస్సైలు, ఇంటెలిజెన్స్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం



**కల్లూరు నంది పత్రిక.....** ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కర్నూలు జిల్లా సీనియర్ సిటిజన్స్ వెలేఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ క్యాంపు నందు గల హార్టికల్చర్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన వయో వృద్ధుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన పాణ్య%శీ% ఎమ్మెల్యే, అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరిత రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట విశ్వ బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ , అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా , సిల్వర్ జూబ్లీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగరాజు ,మరియు వయో వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు ఎంపిక




**జూపాడుబంగ్లా అక్టోబర్ 7 (నంది పత్రిక)** ఆరోగ్యం , ఆహ్లాదం ఆదర్శ సమాజ సాధన లక్ష్యముగా స్వర? ఆంధ్రా- స్వేఛ౯ఆంధ్రా ఉద్యమాన్ని నిరంతరము కొనసాగించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా చేతుల మీదుగా జూపాడుబంగ్లా వార్డెన్ ఉమాదేవి ఉత్తమ ప్రశంస పత్రం అందుకున్నారు. స్వేఛతే లక్ష్యసాధనకు కృషి చేసిన వారందరినీ కలెక్టర్ రాజకుమారిగణియా అభినందిస్తూ స్వరా?ంధ్ర- స్వేచా౯రేధ్ర ఉద్యమంలో మరింత మంది చురుకుగా పాల్గొనేందుకు స్వఛ౯ఆంధ్ర అవార్డుల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం సాధించిన అవార్డుల సూార్తితో వచ్చే సంవత్సరం మరిన్ని ఎక్కువ అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి అమానుషం

**బనగానపల్లె అక్టోబర్ 7 నందిపత్రిక** భారత అత్యున్నత న్యాయ స్థానం న్యాయమూర్తి జస్టిస్ గావాయ్ పై ఒక న్యాయవాది షూ విసిరి దాడిచేయడానికి ప్రయత్నించడం దేశానికే అవమానమని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి అన్నారు. జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు మంగళవారం బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాట్లాడుతూ సాక్షాత్తు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై బూటుతో దాడి చేయడం హేమమైన చర్య అని ఈరోజు చీకటి రోజు అని అన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా తక్షణమే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు న్యాయమూర్తి పై జరిగిన దాడిని రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు బనగానపల్లె మండల అధ్యక్షుడు కే శివుడు తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు.

### నూతన అధ్యాయానికి నాంది పలికిన ప్రభుత్వం :గిత్తలరాజు







**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రేషన్ కార్డుల స్థానంలో నూతన స్మార్ట్ కార్డులను ఎన్నికల భూథ్ ఇన్చార్జి గిత్తల రాజు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం నూతన ఒరవడికి నాంది పలికిందని ఈ స్మార్ట్ కార్డుల వల్ల నిత్యవసర సరుకులు పంపిణీ వేగవంతంగా జరుగుతుందన్నారు. రోజులు గంటల తరబడి చౌక దుకాణాల వద్ద నిరీక్షించకుండా ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో సకాలంలో సేవలు అందించబోతున్నట్లు రాజు తెలియజేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వాటి ఉపయోగాలలో ప్రజలను భాగస్వాములుగా చేయడంలో తెలుగుదేశం పార్టీని మించిన పార్టీ మరొకటి లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అందించడంలో శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ, భార్గవ్ రామ్, జగత్ విఖ్యాత్ రెడ్డి ముందంజలో ఉన్నారని గిత్తల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూతు ఇన్చార్జీలు కార్యకర్తలు రమేష్ బాలు కిరణ్ ప్రవీణ్ రాజేష్ ఫ్రాన్సిస్. తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రెవిన్యూ వీఆర్వో భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.